# శ్మశాన వాటికలో కంపచెట్లను తొలగించిన నాగసానిపల్లి గ్రామ సర్పంచ్



తొలి సమయం శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 28

శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగసానిపల్లిలో శ్మశాన వాటికలో ఉన్న కంపచెట్లను సర్పంచు సుజాత రాజశేఖర్ యాదవ్ జేసీబీతో తొలగించారు. అలాగే ఇటీవలే గ్రామంలో కరెంటు వోల్టేజ్ సమస్య ఉన్నందున నూతన ట్రా న్స్ఫార్మర్ మంజూరు చేయించి ఫిట్టింగ్ చేయించారు. సమస్యను తీర్చిన సర్పంచును గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భరత్, రాములు, పరుశురాం, వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఉద్యోగి పులి హనుమంతు (బాబు )మృతి

తొలి సమయం మహబూబాబాద్ ఫిబ్రవరి 26:



జిల్లా కేంద్రంలోని ఎల్ఐసి ఉద్యోగి పులి హనుమంతు బాబు మృతి చెందారు, ఆల్ ఇండియా ఎంప్లాయిస్ ఇన్సూరెన్స్ అసోసియేషన్ 20 సంవత్సరాలుగా సెక్రటరీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు,అతని భార్య పులిపద్మ గిరిజన సంక్షేమ హాస్టల్ లో వార్డెన్ గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారు, అతనికి ఇద్దరు కుమారులు,1) కార్తికేయ 2)రేవంత్ బాబు,నాయక పోడు సామాజిక వర్గానికి చెందిన హనుమంతు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ గత 20 సంవత్సరాల నుండి సేవ చేస్తూ.. అసోసియేషన్ వేదికగా అనేకమంది ఆదివాసి అర్చరీవిద్యార్థి క్రీడాకారుల క్రీడాభ్యున్నతికి మృతులు హనుమంత్ సేవలు చేసారు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులు సాదుల సారంగపాణి( ఏసీపీ ), కార్యదర్శి పుట్ట శంకరయ్య స్పోర్ట్స్ ఆఫిసర్ (రిటైర్డ్) మృతుని కుటుంబానికి తీవ్రమైన దిగ్భ్రాంతితో కూడిన సానుభూతిని తెలియ జేశారు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ తరపున మౌనం పాటించి నివాళ్లు అర్పించారు, కంబాల పెల్లి 10వ తరగతి హై స్కూల్ క్లాస్ మేట్స్ మరియు తొలి సమయం ఎడిటర్ . అయోధ్య రాములు హనుమంత్ కు అత్మకు శాంతి చేకూరాలని కోరుతూ నివాళ్లు అర్పించారు

# సుదిమళ్ళలో ఆచార్యుల అభ్యాస వర్గ ముగింపు కార్యక్రమం





తొలి సమయం, ఇల్లందు;ఫిబ్రవరి, 28.

ఫ్రెండ్స్ ఆఫ్ ట్రైబల్ సొసైటీ హైదరాబాద్ ఏకల్ అభియాన్ ఉత్తర తెలంగాణ సంభాగ్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో కొత్తగా నియమించబడిన ఆచార్య మాతాజీలకు మూడు రోజుల శిక్షణ. ఇల్లందులోని యూత్ ట్రైనింగ్ సెంటర్ సుద్ధిమళ్ళ లో జరిగిన ఆచార్యుల అభ్యాస వర్గ ముగింపు కార్యక్రమంలో భద్రాచలం ఐటీడీఏ జెడియం హరికృష్ణ పాల్గొని,ఏకల్ విద్యాలయాల ద్వారా గ్రామాలలో పిల్లలకు చదువు తో పాటు సంస్కృతి, సాంప్రదాయాలపై చేసే సేవ ఎంతో గొప్పదని వారు తెలిపారు.ఏకల్ అభియాన్ చేస్తున్న కృషిని అభినందించారు.భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలకు మా సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ మాట్లాడుతూ, తన అనుభవాలను పంచుతూ గ్రామాలలో ఆచార్యులుగా సేవలు అందిస్తూ స్వచ్ఛభారత్ చట్టాలపై అవగాహన గాయత్రి యజ్ఞాలు, దీప యజ్ఞాలు,సంస్కారాలు గాయత్రీ పరివార్ కార్యకర్తలతో కలసి గ్రామ ప్రజలకు సేవలు అందించాలని హాజరైన వారిని కోరారు.ఈ కార్య క్రమంలో ఉత్తర తెలంగాణ సంభాగ్ సమితి ఉపాధ్యక్షులు బోడ పున్యానాయక్ , భద్రాద్రి కొత్తగూడెం అంచల్ సమితి అధ్యక్షులు డాక్టర్ సతీష్ ఖండేల్వాల్,ఉపాధ్యక్షులు అప్పలరాజు, కార్యదర్శి వాసుదేవరావు లు కలిసి,వారికి జ్ఞాపికను బహుకరించారు. అలాగే ఏకల్ అభియాన్ పూర్తి సమయ కార్యకర్తలందరు కలిసి ఆచార్య మార్గదర్శిక కరదీపికను అందజేశారు.

# దశదిన కర్మలో కాంగ్రెస్ నాయకుల నివాళి

తొలి సమయం కొత్తగూడ 28 ఫిబ్రవరి 2026



కొత్తగూడ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారి జంగాల రవీందర్ ఇటీవల పరమపదించారు. వారి దశదిన కర్మ కార్యక్రమం నేడు భక్తిశ్రద్ధలతో నిర్వ హించ బడింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొని, జంగాల రవీందర్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా వారి సేవలను, సౌమ్య స్వభావాన్ని స్మరించుకుంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, స్థానిక సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు బోయినేని ప్రశాంత్ రెడ్డి, యూత్ మండల నాయకుడు యాదగిరి కిరణ్, సాధిరెడ్డిపల్లి సర్పంచ్ ఆలూరి కిరణ్, మండల నాయకుడు గొంది రాజు, గుంజేడు సర్పంచ్ తొలేం అనంతరావు, మల్లెల రామ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యభట్ట స్కూల్ కరస్పాండెంట్ చర్యలు తీసుకోవాలి

## - మానవ హక్కుల సంఘంన్ని ఆశ్రయించిన తల్లిదండ్రులు



తొలి సమయం తొర్రూర్ ఫిబ్రవరి 28

తొర్రూరు ఆర్యభట్ట స్కూల్లో హాస్టల్లోఅర్ధరాత్రి నా కుమారుడ్ని ఉరి తీసి నరబలి చేయాలని ప్రయత్నం చేశారనివిద్యార్థి తండ్రి ధారావత్ సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. నా కుమారుఎన్ని కొత్త బిల్డింగ్ కు బలి ఇవ్వాలని ప్రయత్నం లో భాగమే నా కుమారుని పై అత్యాయత్నం జరిగిందని, మీడియా ముందు వివరించారు. నా కుమారుడు హర్షవర్ధన్ హత్యాయత్నం జరిగిందని వార్డెన్ కు వార్డెన్ భార్యకు చెప్పినా, పట్టించుకోకుండా నిన్నెవరు చంపారు రా అంటూ పిల్లవాడిని బెదిరించాడని తండ్రి తెలిపారు. ఈ ఘటన తర్వాత అతను అక్కడికి వెళితే తన కుమారుడి పక్కన ఇనుప రాడ్ పెట్టి ఉందని ఎందుకు ఇలా ఉందని అడిగితే, అది ఎలా వచ్చిందో తెలియదని వార్డెన్ సమాధానం చెప్పాడని, నాకు సిసి ఫుటేజీలు కావాలని అడిగితే సీసీలు పనిచేస్తున్నాయని వార్డెన్ చెప్పాడని కరస్పాండెంట్ ని అడిగితే పనిచేయట్లేదు అని చెప్పడం హాస్యాస్పదంగా మారిందని, మీడియా ముందు కన్నీరు మున్నీరయ్యారు. ఇది ముమ్మాటికి నా కుమారున్ని నరబలి ఇవ్వాలని కరస్పాండెంట్ చేసిన పనిగా మేము భావిస్తున్నామని, ఇంత జరిగినా ఈ అంశంపై విచారణ నత్తనడకన కొనసాగుతుందని, పాఠశాల మేనేజ్మెంట్ విచారణను తప్పుదోవ పట్టిస్తుందని ఆయన పేర్కొన్నారు. అదే కాకుండా ఓ విలేఖరి ముసుగులో ఉన్న వ్యక్తి ఆర్యభట్ట స్కూల్ కరస్పాండెంట్ చేసే తప్పుల వెనుక ఉంటూ, ఫేక్ న్యూస్ ను కొంతమందితో కలిసి క్రియేట్ చేస్తున్నాడని ఆయన తెలిపారు. కావున మాకు న్యాయం జరిగేదాకా ఎంత దూరమైనా వెళ్తామని, జిల్లా కలెక్టర్ ఎస్పీ ఈ అంశంపై సిటింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టి, పాఠశాల కరస్పాండెంట్ ను కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. ఉమెన్ రైట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ, గత కొంతకాలంగా ఆర్యభట్ట స్కూల్లో కొమలవంచ, బొడ్లాడా, మల్యాల, చీకటియపాలెం ప్రాంతాల్లో నుంచి వచ్చే విద్యార్థులకు కూడా ఇలాంటి ప్రమాదాన్ని ఆర్యభట్ట స్కూల్లో జరిగిన ఘటనలు కోకోనలుగా ఉన్నాయని, ప్రతి ఏటా ఏదో ఒక సంఘటన జరుగుతూనే ఉందని కానీ అధికారులు మాత్రం ఆర్యభట్ట స్కూల్ కరస్పాండెంట్ కు కొమ్ము కాస్తూ ఆయన ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి బాధితులకు అన్యాయం చేస్తున్నారని వారు తెలిపారు. ఆర్యభట్ట స్కూల్ మేనేజ్మెంట్ కు వెనుక ఉన్న వారు ఎంతటి వారినైనా విడిచి పెట్టేది లేదని ఉమెన్ రైట్స్ ద్వారా ఎంత దూరమైన వెళ్లి నిజ నిజాలు నిగ్గు తేల్చి బయటికి తీసి దోషులను కఠినంగా శిక్షించే వరకు వెనకాడబోమని ఆయన హెచ్చరించారు.

# న్యాయవాదులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుంది

## న్యాయవాదుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం

## పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క






తొలి సమయం మహబూబాబాద్ ఫిబ్రవరి 28 :

న్యాయాన్ని రక్షించే న్యాయవాదులకు అండగా తెలంగాణ నిలుస్తుందని, న్యాయవాదుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ముందుంటానని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ శాఖ ఆద్వర్యంలో రాష్ట్ర రాజధాని ఖైరతాబాద్ లోని ఇంజనీర్స్ ఇండియా భవనంలో ఐ ఎల్ పి ఎ జాతీయ అధ్యక్షురాలు సుజాత చౌదంటే అధ్యక్షతన శనివారం మహిళా న్యాయవాదుల రాష్ట్ర సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అవనిలో సగమైన మహిళలు అవకాశాల్లో సగం సాధించలేకపోతున్నారని, 70 ఏండ్ల స్వాతంత్ర భారత దేశంలో మహిళలపై వివక్ష కొనసాగుతూనే ఉందని ఫాతిమాను జడ్జిగా నియమించిన సందర్భంలో కూడా విమర్శలు చేశారని అన్నారు. ఉన్నత విద్యార్హత, ఉత్తీర్ణతలు ఎన్ని ఉన్నా కులం, మతం, జెండర్ పేరుతో అవకాశాలకు దూరమవుతున్నారని అన్నారు. ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటూ న్యాయవ్యవస్థలో మహిళలు రాణిస్తున్నప్పటికీ చట్టపరమైన అవకాశాలు లేకపోవడంతో పాటు పురుషాధిక్య సమాజంలో న్యాయవాదులు, న్యాయమూర్తుల అభివృద్ధి జరగడం లేదని అన్నారు. ప్రజా ఉద్యమాలతో జీవితం ప్రారంభించి న్యాయవాదిగా వృత్తిని ప్రారంభించిన నేను నేడు చట్టసభల్లోకి ప్రవేశించి ఒక గౌరవప్రదమైన మంత్రి పదవి లో కొనసాగుతున్నానని అన్నారు. కొంతమంది రాజ్యాంగ వ్యతిరేకశక్తులు న్యాయ వ్యవస్థను తగ్గించి మాట్లాడుతున్నారని, ఆ విధానం మంచిది కాదని రాజ్యాంగం వల్లనే నాలాంటి వాళ్ళ ఈ స్థాయికి ఎదిగారని అన్నారు. రాజ్యాంగం నాకేమిచ్చిందని అనే వారికి నా జీవితమే సమాధానమని అన్నారు. న్యాయ వ్యవస్థ తెలియని సమాజానికి న్యాయం అందేలాగా, రాజ్యాంగ ఫలాలు సామాన్యులకు అందేలాగా చూడాలనీ అన్నారు. న్యాయవాద రక్షణ చట్టం తదితర అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఇ తిరుమలదేవి మాట్లాడుతూ మహిళా న్యాయవాదులు న్యాయవాద వృత్తిలో రాణించాలంటే కుటుంబంతో పాటు సమాజం సహకారం అందించాలని, వచ్చిన అవకాశాలను కూడా ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలని అన్నారు. అన్ని శక్తులకన్నా స్త్రీ శక్తి గొప్పదని ఆ స్త్రీ సాధికారత కోసం ఇంకా మాట్లాడుకోవడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వినియోగదారుల రాష్ట్ర కమీషన్ చైర్ పర్సన్ జస్టిస్ జి రాధారాణి మాట్లాడుతూ మహిళా సమాజం న్యాయవాద విద్యలో ప్రావీణ్యం సాధిస్తూ, వృత్తిలో మెలుకువలు అభివృద్ధి చేసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భారత న్యాయ వ్యవస్థలో పితృస్వామ్య సమాజ ఆధిపత్యం కొనసాగుతుండటంతో చాలా అవకాశాలు కోల్పోతున్నారని ఐక్యతతో అవకాశాలు అందిపుచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ మాట్లాడుతూ న్యాయాన్ని కాపాడే న్యాయవాదులకు రక్షణ లేకుండా పోయిందని, న్యాయవాదుల రక్షణ కోసం 1990 లోనే అంతర్జాతీయ స్థాయిలో జరిగిన కన్వెన్షన్ లో భారతదేశం కూడా పాల్గొన్నదని 35 ఏండ్ల తర్వాత కూడా భారత్ లో న్యాయవధ రక్షణ చట్టం తీసుకురాకోవడం దుర్మార్గమని అన్నారు. రాజస్థాన్, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల్లో న్యాయవాదుల రక్షణ చట్టం ఏర్పాటు చేయడం జరిగిందని తెలంగాణతో పాటు దేశంలో న్యాయవాద రక్షణ చట్టం కోసం ఐ ఎల్ పి ఎ దేశ వ్యాప్త ఉద్యమం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇండియన్ డిఫెన్స్ అకౌంట్స్ సర్వీస్ రిటైర్డ్ అధికారి పి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ఉన్నత న్యాయ స్థానాల్లో మహిళలతో పాటు బహుజన న్యాయవాదులకు, న్యాయమూర్తులకు తీరని అన్యాయం జరుగుతుందని, ఈ వివక్షను ఎదుర్కోవడానికి మహిళా న్యాయవాదులు, బహుజన న్యాయవాదులు ఐక్యతతో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన వహించిన ఐ ఎల్ పి ఎ జాతీయ అధ్యక్షురాలు సుజాత చౌదంటే మాట్లాడుతూ తెలంగాణ మహిళా న్యాయవాదుల చైతన్యం గొప్పగా ఉందని, తరతరాల మహిళా వివక్షకు కారణమైన మనుధర్మ శాస్త్రం స్థానంలో అంబేద్కర్ అద్భుతమైన భారత రాజ్యాంగం అందించినప్పటికీ దాన్ని అమలుపరిచే భారత పాలకుల వల్ల మహిళలు అణచివేతకు గురవుతున్నారని, ఆ క్రమంలోనే మహిళా న్యాయవాదుల హక్కులు హరించివేయబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎల్ పి ఎ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ జె శాంసన్, గౌరవ అధ్యక్షులు పొన్నం దేవరాజ్ గౌడ్, ఉపాధ్యక్షులు టి లక్ష్మీదేవి, తీగల జీవన్ గౌడ్, పూస మల్లేష్, కృష్ణారెడ్డి, పొడిచేసి శ్రీనివాస్, తౌడబోయిన రేణుక, హుస్న ఖాన్, ఎం సుమలత, ఆంధ్ర ప్రదేశ్ ఐ ఎల్ పి ఎ నాయకులు నూకతోటి రవి కుమార్, తెలంగాణ రాష్ట్ర ఐ ఎల్ పి ఎ నాయకులు చిల్ల రాజేంద్రప్రసాద్, గాంగేయుడు, డాక్టర్ తిప్పన్న డాంగే, కె సురేష్, భుజంగరావు, లతా ఆదోని, టి.హేమలత, జన్ను పద్మ, కెరీత్ కుమారి, గీతావనజాక్షి, మనీశ్వరి, జ్యోతి గరిగ, సామ హేమలత, ఎస్తేరు, స్వర్ణలత, సమత, పరశురాజ్, వి తిరుపతి, గుగులోతు బద్రు తదితరులు పాల్గొన్నారు

# వెలుగుమట్ల బాధితులకు బీఆర్ఎస్ సహాయ చర్యలు



## - ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో భోజనాలు పంపిణీ

తొలి సమయం, ఖమ్మం; ఫిబ్రవరి, 28

ఖమ్మం నగర శివారు వెలుగుమట్ల రెవిన్యూ గ్రామంలో భూధాన్ భూమిలో ప్రభుత్వం తొలగించిన గుడిసె వాసులకు బీఆర్ఎస్ పార్టీ ద్వారా సహాయ కార్యక్రమాలు ప్రతి రోజు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పునరావాస కేంద్రాలైన అంబేద్కర్ భవన్, టిటిడిసి కేంద్రాల్లో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో శనివారం బాధితులకు అందజేశారు. ప్రభుత్వం తమ గుడిసెలు తొలగించి, పునరావాస కేంద్రాలకు తరలించి తమకు మంచినీళ్లు భోజనాలు కూడా అందించడం లేదని బాధితులు గగ్గోలు పెడుతున్నారు. తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని స్థితిలో.. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు బాధితులే స్వయంగా మెసేజ్ లు పంపిస్తున్నారు. కేటీఆర్ ఆదేశం మేరకు ఎంపీ రవిచంద్ర ముందుకు వచ్చి తన సిబ్బంది, బీఆర్ఎస్ నగర పార్టీ ద్వారా వెలుగుమట్ల బాధితులకు భోజనాలు దగ్గరుండి వడ్డించారు. గూడు చెదిరి, దిక్కుతోచని పక్షుల్లా మిగిలి మిగిలిపోయిన తమకు కడుపునిండా భోజనం పెడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకత్వానికి, ఎంపీ రవిచంద్ర కు వెలుగు మెట్ల బాధితులు చేతులెత్తి ధన్యవాదాలు తెలిపారు. రెండు రోజులుగా కాలకృత్యాలు తీర్చుకోడానికి నీళ్లు కూడా లేవని చెప్పడంతో బీఆర్ఎస్ నాయకులు ముందుకు వచ్చి ట్యాంకర్ల ద్వారా నీటిని కూడా సమకూర్చారు. ప్రభుత్వం వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేసేంత వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, ఎంపీ రవిచంద్ర వ్యక్తిగత సహాయకులు సయ్యద్ ఇస్మాయిల్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు తాజుద్దీన్,బీఆర్టియు నాయకులు ఎస్కే పాషా, నగర పార్టీ ప్రచార కార్యదర్శి షకీనా, వద్దిరాజు అభిమానులు నాన్నబల హరీష్, జగదీష్, ఎండి షారు, రాజేష్, ప్రశాంత్, గణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్గురు శ్రీ సంతు సేవలాల్ 257వ జయంతి ముంగిపు వేడుక



తొలి సమయం, ఇల్లందు;ఫిబ్రవరి, 28.

ఇల్లందు పట్టణంలో సద్భావన యాత్ర నిర్వహించి,ఇల్లందు సింగరేణి గ్రౌండ్ నందు ఐ. టి.డి.ఎ . పి.ఓ రాహుల్, ఎస్. పి రోహిత్ రాజు, ఏ. డి.ఎల్.కలెక్టర్ వేణు గోపాల్ గార్లతో కలిసి జయంతి వేడుకలు నిర్వహించిన ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య . అధిక సంఖ్యలో పాల్గొన్న ప్రజలు.

# రోడ్డు ప్రమాద సంఘటన ప్రదేశాన్ని పరిశీలించిన ఎస్పీ



తొలి సమయం,ఇల్లందు;ఫిబ్రవరి, 28.

ఎస్పీ రోహిత్ రాజు( ఐపీఎస్) మొన్న జరిగిన రోడ్డు ప్రమాద సంఘటన ప్రదేశాన్ని చూడటం జరిగింది, ఆక్సిడెంట్ కి గల కారణాలని ఇల్లందు డిఎస్పి వెంకన్న బాబు , ఎస్పీ కి వివరించడం జరిగింది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా, సంబంధిత నేషనల్ హై వే అధికారుల సహకారంతో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ చెప్పారు. ప్రజలను కూడా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కోరారు.

## ప్రగతి విద్యాలయంలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



తొలి సమయం పెబ్బేరు ఫిబ్రవరి 28

పెబ్బేరు మండలం శాఖాపూర్ (వై) ప్రగతి విద్యాలయంలో భారతరత్న సర్ సివి రామన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పాఠశాల కరస్పాండెంట్ భీమ్ సాగర్ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి జయరాములు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. విద్యార్థిని విద్యార్థులందరూ రకరకాల వైజ్ఞానిక ప్రదర్శనలను అద్భుతంగా ఆవిష్కరించారు. సోలార్ సిస్టం, క్రాఫ్ ప్రొటెక్షన్ సిస్టం, సోలార్ పవర్ ఇరిగేషన్ సిస్టం, వాటర్ సైకిల్, రోబోటిక్ స్వీపర్, స్టాటిక్ ఎలక్ట్రిసిటీ, బయోడైవర్సిటీ, లివింగ్ అండ్ నాన్ లివింగ్ థింగ్స్ , డే అండ్ నైట్, తదితర ప్రాజెక్టులను పరిశీలించారు. అనంతరం ఎంఈఓ జయరాములు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు సైన్స్ ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరూ సైన్స్ పై అవగాహన పెంచుకోవాలని, ఈరోజు విద్యార్థినీ విద్యార్థులు తాము నేర్చుకున్న సైన్స్ విద్యను ప్రదర్శించడం అభినందనీయమని అన్నారు. పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులకు ఎంతో చక్కగా విద్యను బోధిస్తూ వారిని ఉన్నత శిఖరాల వైపు నడిపిస్తున్నందుకు వారిని అభినందించారు. నర్సరీ నుండి సిక్స్ క్లాస్ వరకు 70 రకాల ప్రాజెక్టులను విద్యార్థిని విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించడంతో తమ పిల్లల ప్రదర్శనను తిలకించిన తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బ్రైట్ ఫ్యూచర్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు స్నేహ జడ్జిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రిజోబాబు, బిసన్న, నాగరాజ్, ఉపాధ్యాయినీలు దీప్తి, అస్మత్, రేవతి, రాధా, జ్యోతి, భాగ్యశ్రీ, శివలీల, ఉమావతి, పుష్ప, విద్యార్థినీ విద్యార్థులు మహా శ్రీ, అపర్ణ, జానెట్, కావ్య, యశ్వంత్, గౌతమి, మేఘనాథ్, లాస్య, లిఖిల్ హర్ష, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్.పి.హెచ్.ఎస్ కంచిరావుపల్లి బాల బాలికల అద్భుత సైన్స్ ప్రదర్శన

తొలి సమయం పెబ్బేరు ఫిబ్రవరి 28



జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జడ్పీహెచ్ఎస్ కంచిరావుపల్లి బాల బాలికలు వివిధ అంశాలలో అద్భుతమైనటువంటి ఎగ్జిబిట్స్ తో సైన్స్ ప్రయోగ ప్రదర్శన నిర్వహించారు. సైన్సు, గణితం, సోషల్ సైన్సెస్ ,భౌతిక రసాయన శాస్త్రం ,జీవశాస్త్రం మొదలగు సబ్జెక్టులలోని అనేక అంశాలను ప్రయోగాల ద్వారా వివిధ అంశాలను వివరిస్తూ చక్కటి శాస్త్ర సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ప్రదర్శన లో ఉంచిన 36 అంశాలలో కొన్ని...వాటర్ ప్యూరిఫికేషన్, వాటర్ డిస్పెన్సర్,విలేజ్ ప్రొడక్షన్ విండ్ మిల్ ఆక్సిజన్ కార్బన్డయాక్సైడ్ ల యొక్క బరువులు, పుష్పాలు భాగాలు,నైట్రోజన్ సైకిల్ బజ్ గేమ్, డైజెస్టివ్ సిస్టం, రెస్పిరేటరీ తదితర 36 అంశాల ను ప్రయోగాత్మకంగా ప్రదర్శించారు. ఈ ప్రదర్శననుద్దేశించి పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు శ్రీమతి శ్రీదేవి, బి రాజు ,పి అనురాధ గార్లు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం, చిన్న వయసులోనే శాస్త్ర సాంకేతిక విషయాల పట్ల అభిరుచినికలిగించడం,శాస్త్రీయదృక్పథాన్నిపెంపొందించడం ఈ ప్రదర్శన ఉద్దేశ్యం అని పేర్కొన్నారు.సమాజాన్ని పురోభివృద్ధిలో పయనింపజేయడంలో బాలబాలికల చిట్టి ప్రయోగాలు అద్భుతమైన ఆవిష్కరణలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నారాయణరెడ్డి, శ్రీనివాస్ గౌడ్ ,రాజేష్ బాబు ,సాయి రేణు, వెంకటేశ్వర్లు కృష్ణవేణి, చంద్రశేఖర్, ఫాతిమా, శేఖర్ ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.అద్భుత ప్రదర్శన చేసిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం బహుమతులతో అభినందించారు. నమస్కారములతోహెడ్మాస్టర్ స్టాఫ్ కంచి రావ్ పల్లి

## అత్యుత్తమ ఫలితాలు సాధించడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పోపిల్లల హాజరు శాతం పెంచి, షెడ్యూల్ ప్రకారం సిలబస్ పూర్తి చేయాలని ఆదేశాలు**



తొలి సమయం, మహబూబాబాద్, ఫిబ్రవరి 28:

అత్యుత్తమ ఫలితాలు సాధించడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు.డోర్నకల్ మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పిల్లలకు అందిస్తున్న విద్యా బోధనలను స్వయంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.నూతన టెక్నాలజీ ఆధునిక పరిజ్ఞానంతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిజిటల్ తరగతులు ప్రత్యేక తరగతుల ద్వారా పదవ తరగతి ఇతర తరగతుల విద్యార్థిని విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి అత్యుత్తమ ఫలితాలు సాధించడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని. పిల్లల హాజరు శాతం పెంచాలని, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు షెడ్యూల్ ప్రకారం పాటలు సిలబస్ పూర్తి చేయాలని ఆదేశించారు. డైట్ మెనూ ప్రకారం ఆహారం అందించాలన్నారు. పిల్లలకు హెల్త్,ఎడ్యుకేషన్ న్యూట్రిషన్, సానిటేషన్ లపై అవగాహన కల్పించాలని అన్నారు.క్రమం తప్పకుండా వారి మానసిక, ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని ఉపాధ్యాయులకు సూచించారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

తొలి సమయం పెబ్బేరు ఫిబ్రవరి 28

పెబ్బేరు మాస్టర్ మైండ్స్ స్కూల్ నందు శబ్ద శాస్త్రం నుంచి కాంతి శాస్త్రం వైపు పయనించి రామన్ ఎఫెక్ట్ను కనుగొన్న భారతరత్న సర్ సివి రామన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను వనపర్తి ఆర్డిఓ సుబ్రహ్మణ్యం గారు మరియు పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి ఈ లావణ్య రంగారెడ్డి గారు ప్రారంభించారు. ఈ వేడుకలలో పాఠశాల విద్యార్థులందరూ పాల్గొని రకరకాల వైజ్ఞానిక ప్రదర్శనలను సిద్ధం చేసి ఆహుతుల ఎదుట ప్రదర్శించడం జరిగింది. ఇందులో ఎలక్ట్రికల్ సర్క్యూట్ ఆధార ప్రయోగాలు, రోబో మోడల్, చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి, సోలార్ మోడల్,హైడ్రాలిక్ మిషన్ పనితీరు,రక్త నమూనా పరీక్షలు, చంద్రయాన్ 3, యోగా ప్రాముఖ్యత,అన్ని లాంగ్వేజ్ క్లబ్బులు, సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం, జీవశాస్త్ర రంగోలి, చిన్నారుల యొక్క ఫ్యాషన్ షో మరియు భౌతిక, రసాయన జీవ, గణిత, సాంఘిక శాస్త్రాల యొక్క ల్యాబ్ లను విద్యార్థులు ప్రదర్శించడం జరిగినది. విద్యార్థుల యొక్క ఈ వైజ్ఞానిక ప్రదర్శనలను వనపర్తి ఆర్డిఓ,పెబ్బేరు ఎమ్మార్వో మరియు జిపిఓ గార్లు తిలకించి విద్యార్థులను అభినందించడం జరిగినది. పాఠశాల డైరెక్టర్ ఈ రంగారెడ్డి



గారు ఇట్టి కార్యక్రమం గురించి మాట్లాడుతూ సర్ సివి రామన్ గారు భారత దేశపు విజ్ఞాన ఘని అని, నోబుల్ బహుమతి అందుకున్న మొట్టమొదటి భారతీయ శాస్త్రవేత్త అని తెలియజేశారు. ఇట్టి ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీ ఈ రంగారెడ్డి గారు,భరత్ రెడ్డిస్ సరోజినీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఎం.డీ. భరత్ కుమార్ రెడ్డి గారు, మరియు సాయి శ్రీ గారు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థిని విద్యార్థులు అందరూ ఇట్టీ కార్యక్రమంలో పాల్గొని విజయవంతరం చేయడం జరిగింది.

## మహబూబాబాద్, మరిపెడ, బయ్యారం జూనియర్ కళాశాలలో ఆకస్మిక తనిఖీ

**సీసీ కెమెరాల ద్వారా నిత్యం గమనించాలి**

**ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని యుద్ధ ప్రాతిపాదికన పరిశీలించి ఆదేశాలు జారీ..**

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

తొలి సమయం మహబూబాబాద్ ఫిబ్రవరి 28:

జిల్లా వ్యాప్తంగా ఈనెల 25 తేదీ నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని కలెక్టర్ శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ, బయ్యారం మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆకస్మికంగా పరిశీలించారు, పరీక్షలు జరుగుతున్న తీరును స్వయంగా, సీసీ కెమెరాల ద్వారా పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు, పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, త్రాగునీరు అందించాలని సూచించారు, సీసీ కెమెరాల ద్వారా నిత్యం గమనిస్తూ ఉండాలన్నారు,జిల్లాలో (18) పరీక్ష కేంద్రాల ద్వారా మొదటి సంవత్సరం 4158, రెండవ సంవత్సరం 4129, మొత్తం 8287 విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, ఈ రోజు (3822) మంది పరీక్షలకు హాజరు కాగా, (65)



మంది గైజరయ్యారు,ఇప్పటికే పరీక్షల నిర్వహణపై ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ, సమావేశాలు నిర్వహించి పకడ్బందీగా ఏర్పాట్లు చేసామని, ప్రతీ కేంద్రానికి చీఫ్ సూపరిడెంట్స్, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్స్, ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష జరిగే సమయాలలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించడంలో యంత్రాంగం పూర్తిస్థాయిలో ముందుకు సాగుతుందని ఆమె తెలిపారు, ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సిహెచ్.మదర్, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

## నూతన ఆధార్ కార్డు సేవా కేంద్రం ప్రారంభం

తొలి సమయం కొత్తగూడ 28 ఫిబ్రవరి 2026

కొత్తగూడ మండల కేంద్రంలో ప్రజలకు మరింత సౌకర్యంగా ఆధార్ సేవలు అందించేందుకు నూతన ఆధార్ కార్డు సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ సారథ్యంలో ఈ కేంద్రం ప్రారంభం కావడం విశేషం.ప్రజలు ఆధార్ సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, మండల కేంద్రంలోనే అన్ని సేవలు అందుబాటులో ఉండే విధంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో నూతన ఆధార్ నమోదు, పిల్లల ఆధార్ నమోదు, ఆధార్ కార్డులో పేర్లు, చిరునామా, జనన తేదీ, మొబైల్ నంబర్ మార్పులు, బయోమెట్రిక్ అప్డేట్లు తదితర సవరణలు చేయించుకోవచ్చు. అదనంగా ఆధార్ కార్డు ప్రింట్ తీసుకోవడం వంటి సేవలు కూడా అందుబాటులో ఉంటాయి.విద్యార్థులు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఉద్యోగులు, వ్యాపారులు సహా సాధారణ ప్రజలందరూ ఈ సేవలను వినియోగించుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. ఆధార్కు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉన్నవారు లేదా నవీకరణలు చేయించుకోవాలనుకునేవారు ఈ



కేంద్రాన్ని సందర్శించి సత్వర సేవలను పొందవచ్చు.ప్రభుత్వ పథకాల లబ్ధి పొందడంలో ఆధార్ కార్డు ముఖ్యమైన పత్రంగా ఉన్న నేపథ్యంలో, మండల కేంద్రంలోనే ఈ సేవలు అందుబాటులోకి రావడం స్థానిక ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా మారనుంది.పూర్తి వివరాల కోసం 7993980211 నంబర్లో రూప్లాల్ను సంప్రదించవచ్చు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గూడూరు తహసీల్దార్



తొలి సమయం కొత్తగూడ 28 ఫిబ్రవరి 2026

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ని గూడూరు తహసీల్దార్ శ్రీమతి నాగభవాని మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో గూడూరు మండల పరిధిలో అమలవుతున్న ప్రభుత్వ పథకాల పురోగతి, రెవెన్యూ సంబంధిత అంశాలు మరియు ప్రజలకు అందిస్తున్న సేవలపై చర్చించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ నాగభవాని మండలంలోని భూసంబంధిత సమస్యలు, పట్టాదారుల వివరాల నవీకరణ, ధరణి సంబంధిత అంశాలు మరియు ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై చేపడుతున్న చర్యలను కలెక్టర్‌కు వివరించారు. ప్రజలకు పారదర్శకంగా, సమయానుకూలంగా సేవలు అందించేందుకు తగిన సూచనలు ఇవ్వాలని కలెక్టర్ ని కోరారు.జిల్లాలో ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం పెంచుతూ, గ్రామస్థాయిలో సేవల నాణ్యతను మెరుగుపరచాలని ఆదేశించారు.ఈ సమావేశం సౌహార్ద వాతావరణంలో సాగింది.

## హమాలీ కాలనీలో నూతన వీధి దీపాలు ఏర్పాటు



తొలిసమయం, కొత్తగూడెం, ఫిబ్రవరి 28:

భద్రాద్రి జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం లోని హమాలీ కాలనీ గ్రామంలో సర్పంచ్ గుగులోత్ ప్రేమిందర్ ఆధ్వర్యంలో సుమారు 40 నూతన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రేమిందర్ మాట్లాడుతూ అవసరమైన చోట కరెంట్ పోల్స్ ఏర్పాటుతో పాటుగా పంచాయతీలో ప్రజలు రాత్రి సమయంలో వెలుతురు లేక ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా నూతన వీధి విద్యుత్ దీపాలు ఏర్పాటు చెయ్యడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాళ్లపల్లి రాజు, గ్రామపంచాయతీ పాలక సభ్యులు, పంచాయతీ సెక్రటరీ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






## డఫోడిల్స్ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు

**రేపటి శాస్త్రవేత్తలకు పునాది వేస్తున్న డఫోడిల్స్ పాఠశాల**

**విద్యార్థులను భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం**

**డఫోడిల్స్ పాఠశాల చెర్మన్ చింతల నరేందర్**

**విద్యార్థులు రూపొందించిన వర్కింగ్ మోడల్స్, సైన్స్ ప్రాజెక్టులు, ప్రయోగాత్మక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి**

తొలిసమయం,నర్సంపేట




డఫోడిల్స్ పాఠశాల రేపటి శాస్త్రవేత్తలకు పునాది వేస్తూ శాస్త్ర విజ్ఞానానికి మార్గదర్శకంగా నిలుస్తోందని పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ అన్నారు.శనివారం నర్సంపేటలోని డఫోడిల్స్ సి బి ఎస్ ఈ పాఠశాలలో జాతీయ సైన్స్ డే వేడుకలు పాఠశాల చెర్మన్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ఆవిష్కరణాత్మక ఆలోచనలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వర్కింగ్ మోడల్స్, సైన్స్ ప్రాజెక్టులు, ప్రయోగాత్మక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. పర్యావరణ పరిరక్షణ, పునరుత్పాదక శక్తి, ఆరోగ్యం, సాంకేతికత తదితర అంశాలపై రూపొందించిన ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా పాఠశాల చెర్మన్ చింతల నరేందర్ మాట్లాడుతూ...సైన్స్ అంటే కేవలం పుస్తకాల్లోని పాఠాలు కాదు. మన చుట్టూ ఉన్న ప్రతి ప్రశ్నకు సమాధానం వెతకడమే నిజమైన శాస్త్రం. ఎందుకు? ఎలా? అనే ప్రశ్నలే మానవ అభివృద్ధికి మూలం. అగ్ని ఆవిష్కరణ నుంచి అంతరిక్ష ప్రయాణాల వరకు మనిషిని ముందుకు నడిపించిన శక్తి శాస్త్ర విజ్ఞానమే అని వైద్యం, వ్యవసాయం, సమాచార సాంకేతికత, అంతరిక్ష పరిశోధనలు, పర్యావరణ పరిరక్షణ ప్రతి రంగం శాస్త్రంపై ఆధారపడే ముందుకు సాగుతోంది. శాస్త్రాన్ని అర్థం చేసుకున్న విద్యార్థులే రేపటి సమస్యలకు పరిష్కారాలు చూపగలరు అని విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తూ కేవలం మార్కుల కోసం కాకుండా, జ్ఞానం కోసం చదవాలి. ప్రయోగశాలల్లో చేసే చిన్న ప్రయోగమే రేపటి గొప్ప ఆవిష్కరణకు పునాది కావచ్చు. తప్పులు చేయడం భయపడవద్దు, ఎందుకంటే ప్రతి తప్పు ఒక కొత్త నేర్పు” అని సూచించారు.రామన్ వంటి శాస్త్రవేత్తలు మనకు ఒక విషయం నేర్పారు పరిశోధనకు పెద్ద ప్రయోగశాలలు అవసరం లేదు, పెద్ద ఆలోచనలు అవసరం. అదే స్ఫూర్తిని విద్యార్థుల్లో నాటడమే జాతీయ సైన్స్ డే యొక్క అసలు ఉద్దేశం అని అన్నారు.డఫోడిల్స్ పాఠశాలలో శాస్త్ర విద్యకు ఇస్తున్న ప్రాధాన్యతను వివరిస్తూ మా పాఠశాలలో విద్యార్థులు ప్రశ్నించే స్వేచ్ఛ కలిగి ఉంటారు. సైన్స్ ప్రాజెక్టులు, వర్కింగ్ మోడల్స్, పరిశోధనాత్మక అభ్యాసం ద్వారా వారిని భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్, డీన్



ఇందుమతి, ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి.హెచ్. రీటా, హెచ్.ఆర్.డి విజయలక్ష్మి, శశికళ సైన్స్ టీచర్స్ సాయికిరణ్ శృతి,ప్రవీణ్,వేణు,అనూష,స్రవంతి చంద్ర,లహరి,నస్రీన్ తదితరులు పాల్గొన్నారు.